పీఎం కిసాన్ ఈకేవైసీ తప్పనిసరి

మండల వ్యవసాయ అధికారి రాగమ్మ

మొయినాబాద్, ఫిబ్రవరి 16 : రైతులు పీఎం కిసాన్ కోసం ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్న రైతులు వెంటనే చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాగమ్మ అన్నారు. మొయినాబాద్ రైతు వేదికలో శుక్రవారం ఈకేవైసీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం ద్వారా డబ్బులు రావాలంటే రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఈవో సునీల్‌కుమార్, ఈకేవైసీ సిబ్బంది ఉన్నారు.

సూర్యనమస్కారాలు చేస్తున్న విద్యార్థులు

సూర్యనమస్కారాలతో సంపూర్ణ ఆరోగ్యం

షాద్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి 16: సూర్యనమస్కారాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఫరూఖ్‌నగర్ మండలంలోని రాయికల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ విద్యార్థులకు సూచించారు. రథసప్తమి సందర్భంగా శుక్రవారం విద్యార్థులతో సూర్యనమస్కారాలను చేయించారు. అనంతరం ఆమె సూర్యనమస్కారాలు చేస్తే కలిగే ప్రయోజనాలపై వివరించారు. యోగా, సూర్య నమస్కారాల ఆసనాలను వేయాలన్నారు. సూర్యనమస్కార పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

కడ్తాల్, ఫిబ్రవరి 16: తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శశికళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

షాద్‌నగర్, ఫిబ్రవరి 16: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పాలమూరు ట్రస్ట్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు భూపాలచారి, నాయకులు సలీం, నర్సింహ, హరీశ్, మలేశ్, యాదగిరిగౌడ్, శశిధర్, కృష్ణయ్య, భీంరాజ్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆమనగల్లు సీఐగా విజయ్‌కుమార్

ఆమనగల్లు, ఫిబ్రవరి 16: ఆమనగల్లు సీఐ జె.వెంకటేశ్వర్లు సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పీఎస్ సైబర్ క్రైమ్‌లో పని చేస్తున్న జి.విజయ్‌కుమార్‌ను ఆమనగల్లు సీఐగా నియమించారు. ఈ మేరకు శుక్రవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

కార్మికుల సంక్షేమాన్ని కేంద్రం విస్మరించింది

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్
పలు చోట్ల కార్మికుల ర్యాలీ, నిరసనలు

షాద్‌నగర్ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

షాద్‌నగర్, ఫిబ్రవరి16: కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతోనే దేశంలో అన్నిటికీ ధరలు పెరిగాయని, ధరల నియంత్రణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి నిరసనలు తెలిపి మాట్లాడారు. మోదీ ఇష్టానుసారంగా ప్రజలపై పన్నులను మోపుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెప్పారు. వ్యవసాయ కూలీలు ఉపాధి పొందే ఈజీఎస్ పనులను నీరుగార్చే విధంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందని వాపోయారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి పరిశ్రమల యజమాన్యాలకు వత్తాసు పలికే విధంగా కార్మిక చట్టాలను మార్చుతూ కార్మికులను కేంద్రప్రభుత్వం ఆగం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, కార్మికుల వ్యతిరేకిగా ఉన్న మోదీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు రాజునాయక్, శ్రీనునాయక్, ఈశ్వర్‌నాయక్, ప్రభాకర్, లలిత, వెంకటప్ప, జంగయ్య, మల్లేశ్, దశరథ్, రాజశేఖర్, యాదయ్య, సత్యంరెడ్డి, సురేశ్, చంద్రయ్య, సరిత, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తాం

కొత్తూరు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బిస సాయిబాబు అన్నారు. దేశవ్యాప్త బంద్‌లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపూర్ నుంచి కొత్తూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సమ్మెకు టీఎన్‌టీయూ మండల అధ్యక్షుడు యాదగిరి, టీడీపీ మండల అధ్యక్షుడు గణేశ్‌గౌడ్, నాట్కో ల్యాబ్ సీటీటీయూ ప్రధాన కార్యదర్శి మల్లేశ్ మద్దతిచ్చారు. ఈ సందర్భంగా కొత్తూరు ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిస సాయిబాబు మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీల పని దినాలు పెంచాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు

ఇబ్రహీంపట్నం : దేశవ్యాప్తంగా గ్రామీణ సార్వత్రిక బంద్‌కు మద్దతుగా శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పలుప్రాంతాల్లో వివిధ కార్మిక సంఘాలతో పాటు సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అలాగే, తుర్కయాంజాల్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం సమయంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాలయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలన్నారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత చట్టసవరణను రద్దుచేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, అమ్మకాన్ని నిలిపివేయాలని పేర్కొన్నారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లను కనీసం 8లక్షలకు సవరించాలని, సీపీఎంఎఫ్, పీఎఫ్ రద్దుచేసి పాతపెన్షన్ పద్ధతి కొనసాగించాలన్నారు. విద్యారంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని ఆయన కోరారు. అలాగే, ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీకి సీపీఎం రాష్ట్ర నాయకుడు సామెల్‌తో పాటు మహిళలు పెద్ద ఎత్తున హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని సీపీఎం నాయకులు సామెల్ అన్నారు.

ఇబ్రహీంపట్నం : తుర్కయాంజాల్‌లో సాగర్‌రహదారిపై బైఠాయించిన సీఐటీయూ నాయకులు, కార్మికులు

పెద్దఅంబర్‌పేట/ అబ్దుల్లాపూర్‌మెట్ : మోదీ సుపరిపాలన పేరుతో దుర్మార్గ పాలన అందిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ మండల కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్ నాయక్ అధ్యక్షతన శుక్రవారం కుంట్లూరు, పెద్దఅంబర్‌పేట నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వెంకన్న, జిల్లా బీవోసీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి ప్రసాద్, సంఘాల ప్రతినిధులు నరసింహ, యాదగిరి, సైదులు, శ్రీనివాస్‌సాగర్, నిరంజన్, నారాయణరెడ్డి, రాములు, సుధాకర్, ఈశ్వరయ్య, కేకే మూర్తి, భిక్షునాయక్, వినోద్, భాను, ప్రేమ్, వెంకటేశ్, గోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

షాద్‌నగర్, ఫిబ్రవరి 16 : బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని నవోదయ వృద్ధాశ్రమంలో తెలంగాణ జాగృతి నియోజకవర్గ నాయకులు ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్వర్, భరత్, బాలజీ, ఉదయ్, సంతోష్, శ్రీను, మహేశ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 16 : గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, కార్యదర్శులతో కలిసి వారాంతపు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయించి, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో గీత, ఏపీవో నాగభూషణం పాల్గొన్నారు.

మైసిగండి ఆలయంలో పూజలు

కడ్తాల్, ఫిబ్రవరి 16: జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన మైసిగండిలోని మైసమ్మ దేవతను శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత సిబ్బంది ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు శ్రీనూనాయక్, సుమన్‌నాయక్, గురువయ్య, అశోక్, అంజి, రాహుల్, ఆలయ సిబ్బంది యాదగిరి స్వామి, కృష్ణ, చంద్రయ్య, రాములు, దేవేందర్, వెంకటేశ్, రామకృష్ణ, మహేశ్, పత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మతల్లిని దర్శించుకుంటున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

మొయినాబాద్, ఫిబ్రవరి 16 :పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ముంజగల్ల రత్నం కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ సులోచనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బందికి నాలుగు నెలల నుంచి వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబాలు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ప్రతి నెల ఏడో తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఆంజనేయులు, నర్సింహులు, కృష్ణ, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపన మహోత్సవ కరపత్రాల విడుదల

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 16: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గౌరెల్లి గుట్ట స్వయంభూ శివాలయ ధ్వజస్తంభ, గణపతి, కుమారస్వామి, నంది శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఈ నెల 24 నుంచి నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ తోటి శంకర్‌యాదవ్ తెలిపారు.ఈ మహోత్సవానికి చెందిన కరపత్రాలను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో మాజీ సర్పంచ్ తుడుం మల్లేశ్, కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. 26న మధ్యాహ్న స్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

చుక్కాపూర్ గ్రామంలో శ్రీవారి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు

తలకొండపల్లిలో ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు

వైభవంగా కల్యాణోత్సవం

కడ్తాల్, ఫిబ్రవరి 16: మండల పరిధిలోని మక్తమాదారం గ్రామంలో కొలువైన రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి కల్యాణోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారిని అభిషేకించి, ఆలయ ప్రధాన అర్చకుడు తిరుమల వింజమూరు రామానుజాచార్యులు, పండిత బృందం ఆధ్వర్యంలో పూజలు చేశారు. వివిధ రకాల పూలమాలలతో వేణుగోపాలస్వామి, రుక్మిణీ, సత్యభామ అమ్మవార్ల విగ్రహాలను ముస్తాబు చేశారు. స్వామి వారికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు పట్టువస్త్రాలు, పుస్తెమెట్టెలు అందజేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య, ముత్యాల తలంబ్రాలతో వేణుగోపాలస్వామి వారి కల్యాణం కనులపండువగా జరిగింది. కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో ఎంపీటీసీ మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, మాజీ సర్పంచ్ సులోచన, నాయకులు సాయిలు, చంద్రమౌళి, గణేశ్, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, ప్రసాద్, మహేశ్, జనీల్, నర్సింహాగౌడ్, బాలరాజు, చెన్నయ్య, నారాయణ, గురుమూర్తి, రమేశ్, ప్రభాకర్‌గౌడ్, ఏఈలు నరేందర్, సీతారాం, అర్చకులు ఆదిత్యచార్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

కనులపండువగా లక్ష్మీచెన్నకేశవస్వామి కల్యాణోత్సవం

కడ్తాల్ : తలకొండపల్లి మండల కేంద్రంలో కొలువైన లక్ష్మీచెన్నకేశవ స్వామి, చుక్కాపూర్ గ్రామంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల భాగంగా శుక్రవారం ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో స్వామి వారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవం సందర్భంగా ఆలయాన్ని మామిడాకు, కొబ్బరి తోరణాలు, వివిధ రకాల పూలతో అలంకరించారు. స్వామి వారికి శుద్ధ జలం, పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య, ముత్యాల తలంబ్రాలతో కల్యాణం కనులపండువగా జరిగింది. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు

వేంకటేశ్వర స్వామి దేవాలయంలో హంస వాహనంపై స్వామి వారిని ఊరేగిస్తున్న భక్తులు

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 16: మండల కేంద్రంలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు స్వామి వారికి పూజలు చేశారు. మధ్యాహ్నం లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో హంస వాహనం, సింహ వాహనం, సూర్యప్రభ, శేష వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో చేవెళ్ల మండల నాయకులు, ఆలయ పూజారులు శ్రీకాంత్, శ్రీపాద్, భక్తులు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఆమనగల్లు, ఫిబ్రవరి 16 : పట్టణంలో కొలువైన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు స్వామి వారికి అభిషేకం, అలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు కాలె మల్లయ్య, ముత్యాలు, జగన్, రమేశ్, ప్రకాశ్, శివ, రవి ఉన్నారు.

జనవాడలో కొనసాగుతున్న 144 సెక్షన్

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 16: మండల పరిధిలోని జనవాడ గ్రామంలో రాజేంద్రనగర్ ఇన్‌చార్జి డీసీపీ సాధన రష్మీ పెరుమాల్ ఆధ్వర్యంలో144 సెక్షన్ అమలులో ఉన్నది. మంగళవారం రాత్రి సీసీ రోడ్డుకు సంబంధించి జరిగిన గొడవలో కొందరు రాళ్లు, కర్రలతో కొట్టుకున్నారు. పోలీసులు క్షతగాత్రులను దవాఖానకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ నెల 21 వరకు గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. గొడవకు కారణమైన 30 మందిపై కేసు నమోదు చేసి వీరిలో 15మందిని రిమాండ్‌కు తరలించారని, మిగిలిన వారి కోసం గాలిస్తున్నట్లు సమాచారం అందుతున్నది. గ్రామంలోకి వెళ్లే వారు తప్పనిసరిగా గుర్తింపు కార్డు చూయించాల్సి వస్తున్నది. శుక్రవారం మోకిల పోలీస్‌స్టేషన్‌ను భజరంగ్‌దళ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ముట్టడిస్తామనడంతో భద్రత బలగాలు భారీగా మోహరించాయి. ఎక్కడికక్కడ వారిని కట్టడి చేయడంతో ఎలాంటి ఆందోళనలు జరగలేదు. ప్రస్తుతం గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంది.

ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ సుకన్య, తదితరులు

బస్టాండ్‌లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

యాచారం, ఫిబ్రవరి16: మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. ఆర్టీసీ అధికారులతో కలిసి ఆమె బస్టాండ్‌ను శుక్రవారం పరిశీలించారు. బస్టాండ్ వసతులలేమి పట్ల ఆమె ఆరా తీశారు. బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..యాచారం బస్టాండ్ ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చినప్పటికీ కనీస వసతులులేక ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బస్టాండ్‌లో విద్యుత్ సౌకర్యంలేక రాత్రిపూట అంధకారాన్ని తలపిస్తుందన్నారు. వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించాలన్నారు. బస్టాండ్‌లో నీటి వసతి, బెంచీల సౌకర్యాన్ని కల్పించాలన్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లకు మరమ్మతు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, విద్యుత్ ఏఈ సందీప్‌కుమార్, ఆర్టీసీ అధికారులు ఉన్నారు.

మొక్కలను నాటాలి.. సంరక్షించాలి

ఇబ్రహీంపట్నంరూరల్, ఫిబ్రవరి 16 : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి.. వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని గురునానక్ విద్యాసంస్థల వైస్‌చైర్మన్ గగన్‌దీప్‌సింగ్ కోహ్లి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీనేషనల్ కంపెనీ అయిన వర్చ్యూసా సహకారంతో వృక్షో రక్షతి రక్షితః కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో 2500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మొక్కల సంరక్షణపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వర్చ్యూసా కంపెనీ ప్రతినిధులు అవిజిత్ చటరీజ, పూజా ప్రకాశ్‌లాల్, వసీం అక్తర్, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎచ్‌ఎస్ సైనీ, వినయ్‌చోప్రా, ప్రిన్సిపాల్ శ్రీనాథ్‌రెడ్డి, పార్థసారథి, జాయింట్ డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు మంజూరు

మొయినాబాద్, ఫిబ్రవరి 16 : గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం రూ.2.10 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాణెయ్య తెలిపారు. ఒక్కో గ్రామానికి రూ.5 నుంచి 10 లక్షలు నిధులు కేటాయించారు. ప్రభుత్వం గ్రామాల్లోని సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేసింది. అజీజ్‌నగర్‌కు రూ.10 లక్షలు, నాగిరెడ్డిగూడకు రూ.10 లక్షలు, బాకారంకు రూ.10 లక్షలు,అమ్డాపూర్ రూ.10 లక్షలు , ముర్తుజగూడకు రూ.5 లక్షలు, మొయినాబాద్‌కు రూ.10 లక్షలు, సురంగల్ రూ.5 లక్షలు ,శ్రీరాంనగర్‌కు రూ.5 లక్షలు, వెంకటాపూర్‌కు రూ.5 లక్షలు, కేతిరెడ్డిపల్లి రూ.5 లక్షలు, నక్కలపల్లికి రూ.5 లక్షలు,తోలుకట్టాకు రూ.5 లక్షలు, అప్పారెడ్డిగూడకు రూ.10 లక్షలు, కనకమామిడి రూ.5 లక్షలు, పెద్దమంగళారంకు రూ.20 లక్షలు,ఎనికేపల్లికి రూ.5 లక్షలు, హిమాయత్‌నగర్‌కు రూ.10 లక్షలుచిలుకూరు రూ.15 లక్షలు, అప్పోజిగూడకు రూ.10 లక్షలు, చందానగర్‌కు రూ.10 లక్షలు, మోత్కుపల్లికి రూ.5 లక్షలు, చిన్నమంగళారంకు రూ. 25లక్షలు, ఎలుకగూడకు రూ.5 లక్షలు, మేడిపల్లికి రూ.రూ.5 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.

పాఠశాల నిర్మాణ దాతలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పాఠశాలలు నిర్మించడం గొప్ప విషయం

మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 16 : పేద విద్యార్థులు చదువుకోవడానికి పాఠశాలలు నిర్మించడం గొప్ప విషయమని మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మోకిల గ్రామంలో రావెళ్ల వినాయకరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దాత రావెళ్ల వరప్రసాద్ 1.25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక హంగులతో నిర్మించిన పాఠశాలలో విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల నిర్మించిన దాత వరప్రసాద్‌ను అభినందించారు. అనంతరం విద్యార్థుల కోసం ఆర్‌వో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. కార్యక్రమంలో మోకిల మాజీ సర్పంచ్ సుమిత్రామోహన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాజు, ఉపాధ్యాయులు తాహేర్ అలీ, రాజశేఖర్, రఘునందన్‌రెడ్డి, అనురాధ, గ్రామస్తులు అడివయ్య, నర్సింహారెడ్డి, అనిల్, ముక్రం, లింగం పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిత

ఆమనగల్లు, ఫిబ్రవరి 16 : విద్యతోనే ఉజ్వల భవిత ఉంటుందని ప్రముఖ మోటివేటర్, సైకాలజిస్టు లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి సర్దార్ నాయక్ అధ్యక్షతన ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యవక్తగా మోటివేటర్, సైకాలజిస్టు లక్ష్మణ్ హాజరై మాట్లాడారు. అనంతరం మండల విద్యాధికారి సర్దార్ నాయక్ మాట్లాడుతూ ఒత్తిడి లేని ప్రిపరేషన్ విధానం ఎంచుకొని మంచి మార్కులు సాధించాలన్నారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ నేనావత్ అనురాధ, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు రాము, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నోడల్ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండల విద్యాధికారి సర్దార్ నాయక్, సభ వేదికపై సైకాలజిస్టు లక్ష్మణ్

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

షాద్‌నగర్, ఫిబ్రవరి16: భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుగడ్డ తండాలో శుక్రవారం జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం బూర్గుగడ్డ తండాకు చెందిన నరేశ్(22) తన కుటుంబ సభ్యులతో కలిసి స్థానికంగానే నివాసం ఉంటూ ఉపాధి పొందుతున్నాడు. ఇందులో భాగంగానే కుటుంబ సమస్యలతో భార్యాభర్తలు గొడవ పెట్టుకున్నారు. ఈ విషయంపై మనస్తాపం చెంది బూర్గుల రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నామని రైల్వే హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్ తెలిపారు.